# INTERNATIONAL INDIAN SCHOOL, DAMMAM
## MIDDLE SECTION TERM - I JULY - 2017 – 18

**CLASS : VI, SUB : TELUGU , MARKS : ________/80**

**Name : ________________ , Roll No: _______ , Sec : ________.**

---

**Write all answers in answer sheet.**

**A) ఈ క్రింది ఖాళీలను పూరింపుము.** **8M**

1.______________ వాడికి _________ పడవోయ్

2.. ఈశ్వరచంద్రుడు _________________ భాషలో గొప్ప పండితుడు.

3. సిద్ధుడు లోహమును ___________________ వద్ద దాచెను.

4. మన రాష్ట్రంలో _______________ ఎడ్లు ప్రసిద్ధి కెక్కినవి.

5. ________________ ప్రేమించుమన్నా

6. ఈశ్వరచంద్రుడు _________________ గ్రామంలో ఉండేవాడు

7. ఎడ్ల కాలి గిట్టలు అఱుగకుండ వానికి _______________ ను బిగిస్తారు .

8. సిద్ధుడు లుబ్ధుని కొడుకును ______________ఎత్తుకొని పోయెనని చెప్పెను .

**B) ఈ క్రింది పదములకు అర్థములను వ్రాయుము.(any 6 )** **6M**

1. పాటుపడు = 2. నేరము = 3. ఆదాయం = 4. ధనార్జనం =

5. విచారం = 6.తోడుపడు = 7. నిరాడంబర జీవితము = 8. వినోదం =

**C) ఈ క్రింది పదములకు వచనములు వ్రాయుము.** **8M**

1. బండి - 2. విద్యార్థి - 3. దినము - 4. ఎలుక -

5. జిల్లా - 6.మేలు - 7. వ్యాపారి - 8. మనిషి -

**D) ఈ క్రింది పదములకు వ్యతిరేకపదములు వ్రాయుము.(any 6 )** **6M**

1. ప్రేమించు x 2. నీతి x 3. గర్వము x 4. బలిష్టము x

5. మేలు x 6. జ్ఞానము x 7. బలిష్టము x 8. ఆశ x

**E) క్రింది పదాలను సొంతవాక్యములలో ఉపయోగించుము.( any 3 )** **3M**

1. తలపెట్టు - 2. లాభము - 3. నిరాడంబరం - 4. వినోదం -

**F) ఈ క్రింది వాక్యమును సరియైన పదముతో పూరింపుము.** **6M**

1. ఈశ్వరచంద్రుడు కలకతాలో తన ____________________ సాగించెను.

   a. ఆడంబర జీవితం b. నిరాడంబర జీవితం

2. వారు _________________వ్యాపారము చేసేవారు.

   a. లోహ b. కర్ర

3. ఈశ్వరచంద్రుడు యువకునితో _______________ సిద్ధాంతమును చెప్పెను.

   a. తోటివారికి సహాయపడుట b. ఎవరికి సహాయపడకుండుట

4. ఈశ్వరచంద్రుడు ఉపన్యాసమివ్వటానికి ____________ పెట్టెలో ప్రయాణం చేసెను.

   a. మూడవతరగతి b. రెండవతరగతి

5. సిద్ధుడు లోహమును ____________________ వద్ద దాచెను.

   a. గ్రామాధిపతి b. లుబ్ధుని

6. ఎద్దు చర్మంతో ________________ తయారు చేస్తారు .

   a. బట్టలు b. బ్యాగులు

**G) ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.** **6X2=12M**

1. మనం ప్రారంభించిన మేలు ఎలా ఉండాలి?
2. ఈశ్వరచంద్రుని సిద్ధాంతము ఏమి ?
3. లుబ్ధుడు సిద్ధునితో లోహం ఏమయిందని చెప్పాడు ?
4. ఇద్దరు వర్తకుల పేర్లు రాయండి ?
5. దేశస్థులందరూ ఎలా ఉండాలి ?
6. ఈశ్వరచంద్రుని తల్లిదండ్రులెవరు ?

**H) ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.(any 4 )** **4X3=12M**

1. ఈశ్వరచంద్రునికి వచ్చిన బిరుదు ఏమి ? దాని అర్థమేమి ?
2. లుబ్ధుడెటువంటివాడు ?
3. లుబ్ధుడు గ్రామాధికారి వద్ద కేలాపోయేను ?
4. ఈశ్వరచంద్రుని విద్యాభ్యాసం గురించి వ్రాయుము ?
5. భాషా భాగాలు ఎన్ని ? అవి ఏవి ?

**I) ఈ క్రింది వాక్యములలో క్రియ పదములను గుర్తించి వ్రాయుము.** **4M**

**a)** రవి పాట పాడెను.

**b)** గీత పద్యము చదివెను.

**c)** హరి బడికి వెళ్ళాడు.

**d)** సీత నాట్యము చేస్తుంది.

**J) ఈ క్రింది వాక్యములలో అవ్యయ పదములను గుర్తించి వ్రాయుము.** **4M**

1. ఔరా ! లుబ్ధుడెంతటి మిత్రద్రోహి ?
2. ఓహో ! ఘోరం జరిగిపోయింది .
3. కాబట్టి ! గ్రామాధికారి అలా తీర్పు చెప్పాడు.
4. పిమ్మట ! అలా జరిగిపోయింది .

**K) క్రింది ఇచ్చిన పదములలో సరియైన పదాన్ని గుర్తించి వ్రాయండి.** **5M**

| | | | |
|---|---|---|---|
| 1. | వర్తకులు | వరతకులు | వరకులు |
| 2. | గ్రమదికారి | గ్రామాధికారి | గామధికారి |
| 3. | బికుకలు | భికుకులు | బికుకులు |
| 4. | ముక్యవృత్తి | ముఖ్యవతి | ముఖ్యవృత్తి |
| 5. | విధ్యాసాగరుడు | విద్యాసాగరుడు | విద్యాసాగారుడు |

L) క్రింది గద్యాశమును చదివి క్రింది ఇచ్చిన ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.

ఒక అడవిలో ఒక సింహం మరియు ఒక చిట్టెలుక నివాసం ఉండేవి. ఒకనాడు సింహం చెట్టు క్రింద హాయిగా పడుకుంది. పక్కనే కన్నంలో ఉన్న చిట్టేలుక అటూ ఇటూ పరుగెడుతూ సింహం కాలుకు తగిలింది. సింహానికి చాలాకోపం వచ్చింది. వెంటనే సింహం ఎలుకను పట్టుకొని నేను మృగ రాజును నా నిద్ర కు భంగం కలిగిస్తావా? నేన్నేంచేస్తానో చూడు అని గర్జించింది. ఎలుక భయంతో మృగరాజా ! నన్ను ప్రాణాలతో విడిచిపెట్టు. ఎప్పుడైనా నీకు ఉపకారం చేస్తాను అని వేడుకుంది. చిట్టేలుక మాటలకు సింహం పెద్దగా నవ్వి నేను ఈ అడవి జంతువులకు రాజును.

నీవు నాకు సాయం చేస్తావా? నా వేలడంత లేవు నీతో నాకేంపని. ఐనా జాలితో వదిలేస్తున్నాను బ్రతుకు పో ! అని వదిలేసింది. బ్రతుకు జీవుడా అనుకోని చిట్టేలుక పారిపోయిది. ఒకనాడు సింహం వేటగాడి వలలో చిక్కింది. నన్ను కాపాడే వాళ్ళే లేరా ! అని సింహం దుఖించింది. అటువైపు పరుగెడుతున్న ఎలుక, సింహంతో అయ్యో ! మృగరాజా ! ఎంత ఘోరం జరిగింది. మీరేం బయపడకండి. నా పళ్ళతో వలను కోరికేస్తాను. అని వల తాళ్ళను గబ గబ కొరికింది. సింహం వల నుండి బయటకు వచ్చి చిట్టేలుకను చూసింది. సిగ్గుపడి నేను నిన్ను నా వేలడంత లేవని దూషించాను. అయినా నీవు నా ప్రాణాన్ని రక్షించ్చావు. నన్ను క్షమించు అన్నది. ఆనాటి నుండి సింహం, చిట్టేలుక స్నేహంగా జీవించాయి.

ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యములో సమాధానము వ్రాయుము. 6m

1. ఒక అడవిలో ఏ ఏ జంతువులుండేవి?
2. సింహం ఎక్కడ పడుకుంది ?
3. సింహం ఎవరిని పట్టుకుంది ?
4. సింహం చిట్టెలుక ఎలా జీవించాయి?
5. ఒకనాడు సింహం దేనిలో చిక్కింది ?
6. అడవికి రాజు ఎవరు ?